అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
# జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..



వాడవాడలా
మేడే వేడుకలు

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -58 శుక్రవారం 2 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# కులగణనకు తెలంగాణే రోల్ మోడల్..!

## కేంద్రానికి సహకరించేందుకు సిద్ధం: ముఖ్యమంత్రి రేవంత్

- ఆర్టీసీలో సమ్మె పోటు రాష్ట్రానికే నష్టం
- సమ్మె విషయంలో చర్చిద్దాం.. చేయగలిగింది చేస్తాం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదు.. అందరూ సహకరించాలి
- 15 నెలలుగా ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాం
- పథకాలు, వాటి అమల్లో తెలంగాణ నం.1గా నిలిచింది
- కేంద్రానికి సహకరించేందుకు సిద్ధం: ముఖ్యమంత్రి రేవంత్

రాష్ట్రంలో పదేళ్లలో ఆర్థిక ఉగ్రవాదం, విధ్వంసం జరిగింది. దేశంలో, రాష్ట్రంలో పేదవాళ్లు మరింత పేదవాళ్లయ్యారు. కేసీఆర్ కుటుంబానికి మాత్రం టీవీలు, పేపర్లు, ఫామ్‌హౌస్‌లు, వ్యాపారాలు, వేల కోట్ల ఆస్తులు వచ్చాయి. తప్పులు చేసి.. మళ్లీ ఇప్పుడు వచ్చి అధికారం ఇవ్వాలని అడుగుతున్నారు. కొత్త ముసుగుతో కపటనాటక సూత్రధారి కేసీఆర్ మళ్లీ బయలుదేరాడు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- మే డే వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



2లో.

# మీది రాంగ్ మోడల్

- తెలంగాణ, కర్నాటకలో జరిగిందినామమాత్రపు కులగణనే
- మండల్‌కమిషన్ సిఫార్సులను పక్కనపెట్టింది మీరు కాదా?
- సామాజికన్యాయం దిశగానే మా నిర్ణయం
- ఒత్తిడితో తీసుకున్నది కాదుబిసిల్లో మేం మైనారిటీలను చేర్చం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్



హైదరాబాద్:మే1(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణన రోల్ మోడల్ కాదని, రాంగ్ మోడల్ అని కేంద్ర మంత్రి గంగాపురం కి షన్ రెడ్డి అన్నారు. ఎడ్లబండి కింద వెళ్లే కుక్క తానే బరువు మోస్తున్నట్లుగా భావిస్తుంటుందని, ఇప్పు డు కాంగ్రెస్ పరిస్థితి కూడా అలాగే ఉందని కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో వాగ్దానాలు త ప్ప వాస్తవాలు ఏమీ లేవని అన్నారు. బీసీలకు న్యా యం చేకూర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించి న కాంగ్రెస్ పార్టీ కులగణన ఊసే ఎత్తలేదని, ఇ ప్పుడు దానిపై రాజకీయ లబ్ధి పొందాలని చూడ టం విడ్డూరంగా ఉందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో సమగ్ర కులగణన జరగలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. బీసీలకు మే లు చేస్తుందన్న మండల్ కమిషన్ సిఫార్సులను సై తం కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో పక్కన పెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీల ప్ర యోజనాలను విస్మరించి, ముస్లింలకు అధిక ప్రా ధాన్యత ఇస్తూ వస్తోందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం కాంగ్రెస్‌లా ముస్లింలను బీసీల జాబితా లో చేర్చి,మిగతాది 2లో...



## ఏపీ పూర్తిస్థాయి డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తా!

- ప్రస్తుతం ఇన్‌చార్జి డీజీపీగా కొనసాగుతున్న హరీశ్‌కుమార్ గుప్తా
- డీజీ హెూదా ఉన్న అధికారుల పేర్లతో జాబితా పంపిన రాష్ట్ర ప్రభుత్వం
- ఆ జాబితా నుంచి అంజనీకుమార్, హరీశ్‌కుమార్ గుప్తా, మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి పేర్ల ఎంపిక
- హరీశ్‌కుమార్ గుప్తాను పూర్తిస్థాయి డీజీపీగా నియమించిన ప్రభుత్వం

2లో

# సృజనాత్మకత,సంస్కృతిని.. చాటిచెప్పుదాం..!

## వేవ్స్ సమ్మిట్ ప్రారంభించిన ప్రధాని మోదీ

- ముంబయి వేదికగా నాలుగు రోజుల సదస్సు
- జియో వరల్డ్ కన్వెన్షన్ ప్రతిష్టాత్మక కార్యక్రమం
- వందకు పైగా దేశాల నుంచి ప్రతినిధులు
- ఎద్ద ఎత్తున హాజరైన సినీరంగ ప్రముఖులు



ముంబయి,మే1(జర్నలిస్ట్ వార్త): వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్. వేవ్స్ ముంబయి వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా ప్రారంభమైంది. ప్రపంచ మీడియా పవర్ హౌస్ గా భారత దేశాన్ని సమున్నతంగా నిలిపేందుకు భారత ప్రభుత్వం 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్తో ఈ వేవ్స్ సమ్మిట్ నిర్వహిస్తోంది..మిగతాది 2లో...



## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం.. ఎవరినీ వదిలిపెట్టదు

అమిత్ షా హెచ్చరిక

ఉగ్రవాదంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కఠిన హెచ్చరిక

పిరికిపంద దాడులతో గెలిచామని భ్రమ పడవద్దని వ్యాఖ్య

ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వమని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టీకరణ

# పాలమూరు ప్రాజెక్టులన్నీ మార్చికల్లా పూర్తి



- అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటాం
- గత ప్రభుత్వ నిర్లక్షం వల్లే పనులుముందుకు సాగలేదు
- నిపుణులసూచనల మేరకే ఎస్ఎల్‌బిసిలోసహాయక చర్యలు
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి
- క్షేత్రస్థాయిలోవివిధ ప్రాజెక్టుల పనుల పరిశీలన

2లో.

## కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం



2లో.

ప్రతిష్టాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌కు కేటీఆర్‌కు ఆహ్వానం

జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో సదస్సు

ముఖ్యవక్తగా పాల్గొనాలని నిర్వాహకుల విజ్ఞప్తి

## ఈనెల 12వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్..

రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



6లో.

# మీది రాంగ్ మోడల్

బీసీల గణాంకాలను తప్పుగా చూపించే ప్రయత్నం చేయదని ఆయన స్పష్టం చేశారు. కేం ద్ర మాజీ మంత్రి సుస్మా స్వరాజ్ ఇచ్చిన లేఖకు క ట్టుబడి కులగణనపై తాము నిర్ణయం తీసుకున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంతే కాని కాం గ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలకు భయపడి తా ము ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు. గతంలో జనగణన చేసేటప్పుడు కులగణన చేస్తామని హోం మంత్రి అమిత్ షా చెప్పారని ఆయన గుర్తు చేశారు. దేశానికి, సమాజానికి మేలు చేసే నిర్ణయాలను తీసుకునే దమ్ము తమకు ఉందని చెప్పారు. అంతకానీ ఎవరికో భయపడి నిర్ణయాలు తీసుకునే స్టేజ్‌లో తాము లేమన్నారు. ఇది సానుకూలమైన మార్పుకు నాందిగా ఆయన అభివర్ణించారు. చరిత్ర పుటల్లో నిలిచిపోయే నిర్ణయాన్ని ప్రధాని మోదీ తీసున్నారని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై విపక్షాలు రాజకీయ నాటకాలకు తెర లేపాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను బీసీల్లో చేర్చే కుట్ర చేసిందని ఆరోపించారు.

బీసీల పట్ల మొసలి కన్నీరు కార్చడం తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిందేమి లేదన్నారు. బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్‌లో భాగంగా 10 రిజర్వేషన్లు దక్కని వారికి కూడా రిజర్వేషన్లు కల్పించామని వివరించారు. 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు, ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ రద్దు వంటి ఎన్నో నిర్ణయాలు తీసుకు వచ్చామని గుర్తు చేశారు. కులగణనకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని, మొదటి జనగణనలో కులగణన చేశారన్నారు. బీసీల కంటే ముస్లింలే వెనకబడి ఉన్నారని, వారిని ఆదుకోవాలని మాట్లాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ మాజీ నేత రాజీవ్ గాంధీది అని గుర్తు చేశారు. బీసీలను పక్కన పెట్టి ముస్లింలకు రిజర్వేషన్లు కాంగ్రెస్ కల్పించిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కులగణనకు వ్యతిరేకం :స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ కులగణను వ్యతిరేకిస్తూనే ఉందని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. రాష్ట్రపతి బరిలో నిలిచిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని గుర్తు చేశారు. అలాగే దేశంలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఎస్సీ వర్గీకరణకు మోడీ ప్రభుత్వం పరిష్కారం చూపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం చరిత్రాత్మకమైనదని, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కులగణనను వ్యతిరేకిస్తూనే ఉందని పలు ఉదాహరణలు చెప్పారు.అవసరం లేకున్నా ముస్లింలను బీసీల్లో చేర్చారని కేంద్ర మంత్రి కిషన్



రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర కేబినెట్ లో చర్చించి కులగణనపై ఎన్డీయే ప్రభుత్వం ఈ కీలక నిర్ణయాన్ని తీసుకున్నామని, కానీ రాహుల్ గాంధీ మాత్రం కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం తన ఘనతగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. భారత దేశానికి ఉపయోగపడే ఎంతటి నిర్ణయాన్ని అయిన దేశం కోసం, దేశ ప్రజల కోసం మాత్రమే తీసుకుంటామని తేల్చి చెప్పారు. త్వరలో బీజేపీ ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కులగణనలో ఎట్టి పరిస్థితుల్లో రాజ్యాంగానికి విరుద్ధంగా మత ప్రాతిపదికన ఏ వర్గాన్ని బీసీల్లో చేర్చబోమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జన, కులగణనపై ఆ పార్టీ నేతలకు ఏకాభిప్రాయం లేదని, ఆ పార్టీ తీసుకున్న నిర్ణయాలు ఎన్నికలు, తాత్కాలిక లాభం కోసమే తీసుకుంటుందని, దీనికి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలే సాక్షం అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కులగణనకు తెలంగాణే రోల్ మోడల్..!

**హైదరాబాద్:మే1(జర్నలిస్ట్ వార్త):**
రైజింగ్ తెలంగాణను ఎవరూ ఆపలేరని, ఎవరైనా ఆపాలనుకుంటే వారి కళ్లు, కాళ్లు కాలిపోతాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ అని, తెలంగాణ మోడల్‌నే కేంద్ర ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. త్వరలో రాబోయే గిగ్ వర్కర్స్ పాలసీ కూడా దేశానికి రోల్ మోడల్ అవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన, గిగ్ వర్కర్స్ పాలసీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, శాంతి భద్రతలను కాపాడడంలో, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో, నిరుద్యోగసమస్యను పరిష్కరించడంలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. గురువారం కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన 'మే' డే వేడుకలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. శ్రమశక్తి, ఉత్తమ యాజమాన్య అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆర్టీసీలో మళ్లీ సమ్మె అని చర్చలు చేస్తున్నారని, రాజకీయ నేపథ్యంలో ఎవరైనా సమ్మెకు ప్రోత్సహిస్తే మొత్తం సంస్థే దెబ్బతినే పరిస్థితి ఉంటుందని, సమ్మె పోటు రాష్ట్రానికే నష్టమన్నారు.ఈ సందర్భంగా పంతాలకు, పట్టింపులకు వెళ్లకుండా చర్చిద్దామని, చేయగలిగింది చేస్తామని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతున్న ప్రభుత్వంలో సమ్మెల



పేరుతో, ఇతర కారణాలతో.. తప్పు జరిగితే మళ్లీ పునరుద్ధరించడానికి అవకాశాలు లేవన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యం బాగోలేదని, అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రతి నెలా రూ.18,500 కోట్లు ఆదాయం వస్తుందని, వీటిలో రూ.6,500 కోట్లు అప్పులకు చెల్లిస్తున్నామని, రూ.6వేల కోట్లు జీతభత్యాలు, పింఛన్‌లకు ఇస్తున్నామని, ఇవి పోను మిగిలేది రూ.5,500 కోట్లేనని చెప్పారు. ఇందులోనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కనీసం నెలకు రూ.22,500 కోట్లు ఉంటే ప్రాథమిక అవసరాలు తీర్చుకోగలుగుతామన్నారు. కానీ రూ.12వేల కోట్ల ఆదాయం తక్కువ ఉందన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం, అధికారులను కార్మికుల సంఘాల ముందు కూర్చోపెడతానని.. ఏది ఆపమంటారో, ఏది ఖర్చు చేయమంటారో చెప్పండన్నారు. ఈ విషయంలో ఒక అడ్వైజరీ బోర్డు పెట్టుకుని, సూచనలు చేయాలన్నారు. అణా పైసా కూడా తాను ఇంటికి తీసుకెళ్లడంలేదని, ఒక్క పైసా కూడా అవినీతికి పాల్పడబోనని చెప్పారు. గడిచిన పదేళ్లలో ఒకటో తారీఖున జీతం పడిందా అని ప్రశ్నించారు, కానీ ప్రజాప్రభుత్వంలో మొదటి తేదీనే జీతం ఇస్తున్నామన్నారు.

# పాలమూరు ప్రాజెక్టులన్నీ మార్చికల్లా పూర్తి

**నాగర్‌కర్నూల్ మే1(జర్నలిస్ట్ వార్త):**
మహబూబ్‌నగర్ ఉ మ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రా ధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని రా ష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువా రం పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు లో ప్రధాన భాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పంప్ హౌస్, ప్యాకేజి 2 ఓపెన్ కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లిఫ్ట్ 1, వనపర్తి జిల్లా రేవల్లి మండలం ఎదుల రిజర్వాయర్, స్టేజ్ 2, కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పంప్ హౌస్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదే విధంగా నాగర్‌కర్నూల్ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ కార్యాలయాల భవన సముదాయాలను వారు పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఇంజనీర్లు, ఏజెన్సీల ప్రతినిధులు పనుల ప్రగతిని మంత్రులకు వివరించారు. ప్రాజెక్టుల సందర్శన అనంతరం నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయ సమావేశ భవనంలో మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని వేగవంతంగా చేయడానికి సమస్యల పరిష్కారం, అవాంతరాలను తొలగించడానికి తాము ప్రాజెక్టులను సందర్శించినట్లు చెప్పారు.మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్షం చేసిందని, పదేళ్లుగా ఈ ప్రాజెక్టుల పనులు ముందుకు సాగలేదన్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులన్నింటిని సంపూర్ణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి 31 వరకు అన్ని



విధాలుగా 100 శాతం పనులను పూర్తి చేయడానికి ఆ దిశగా చర్యలు- తీసుకోనున్నట్లు వెల్లడించారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన రిజర్వాయర్‌లో 50 టిఎంసిల నీటిని నింపడానికి ఆరు నెలల సమయం పెట్టుకుని, ఏం ఏం పనులు చేయాలో, అదే విధంగా ఉద్దండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి వరకు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మొదటి లిఫ్టులో నిరుపయోగంగా ఉన్న రెండు మోటర్లను రెండు మూడు నెలల్లో మరమ్మతులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

నిపుణుల సూచనల మేరకు ఎస్ఎల్‌బిసిలో సహాయక చర్యలు

ఎస్ఎల్‌బిసి ఘటన దురదృష్టకరమని ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా ఇద్దరి మృతదేహాలను వెలికితీయడం జరిగిందని మిగతా ఆరుగురి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నిపుణుల సూచనల మేరకు సొరంగంలో కూలిన మట్టిని తొలగించే పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు సొరంగంలోని మట్టి మొత్తాన్ని తొలగించడం జరిగిందని, అత్యంత ప్రమాదకరమైన ప్రాంతంలో తవ్వకాలు జరపడానికి నిపుణుల సూచనలు పాటిస్తున్నామని మంత్రి అన్నారు. మృతులు అందరి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఎస్ఎల్‌బిసి పనులను పూర్తి చేసి సాగునీటిని అందించడమే లక్షంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు.

ఇరిగేషన్ భవన సముదాయం పరిశీలన

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదురుగా నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ భవన సముదాయాన్ని మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్మాణంలో ఉన్న భవనాలను చూపించారు. 18 ఎకరాల స్థలంలో పది ఎకరాలలో జరుగుతున్న నిర్మాణాలను మంత్రులు పరిశీలించారు. మంత్రుల వెంట ఎంపి మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.




# సృజనాత్మకత,సంస్కృతిని.. చాటిచెపుదాం..!

**(మొదటి పేజి తరువాయి)**నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం. గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అని వివరించారు. వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి చేరుకుందని స్పష్టం చేశారు. వేవ్స్ సమ్మిట్ 2025 (కనెక్టింగ్ క్రియేటర్స్,**హాజరైన సినీ ప్రముఖులు..** ఈ సమ్మిట్ లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్, రణ్ బీర్ కపూర్, దీపికా పదుకొనే. ప్రియాంక చోప్రా, రజనీ కాంత్, చిరంజీవి, మోహన్ లాల్. హేమమాలిని, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి తదితరుల హాజరయ్యారు. కాగా, 'కనెక్టింగ్ క్రియేటర్స్. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నాలుగు రోజుల పాటు కొనసా గనుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఇందులో మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమల కి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు.కనెక్టింగ్ కంట్రీస్) తో 100 కి పైగా దేశాల నుంచి కళాకా రులు, సృష్టికర్తలు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలను ఒకే గొడుగు కిందకు వచ్చారని అన్నారు.. ఈ సమ్మిట్ సృజనాత్మ కత కేంద్రంగా అభివర్ణించారు

# ఏపీ పూర్తిస్థాయి డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తా!

**అమరావతిమే1(జర్నలిస్ట్ వార్త)::**ప్రస్తుతం ఇన్‌చార్జి డీజీపీగా కొనసాగుతున్న హరీశ్‌కుమార్ గుప్తాను పూర్తిస్థాయిలో పోలీస్ బాస్‌గా నియమించేందుకు రంగం సిద్ధమైంది. ఢిల్లీలో బుధవారం యూపీఎస్సీ ప్రతినిధి, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, రాష్ట్ర సీఎస్ కె. విజయానంద్‌తో కూడిన ప్యానల్ డీజీపీ ఎంపిక విషయమై భేటీ అయింది. డీజీ హోదా ఉన్న అధికారుల పేర్లతో రాష్ట్ర ప్రభుత్వం పంపిన జాబితా నుంచి అంజనీకుమార్, హరీశ్‌కుమార్ గుప్తా, మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి పేర్లను ఎంపిక చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వీరిలో నుంచి ఒకరిని డీజీపీగా నియమించవచ్చు. కాగా, ఈ ఏడాది ప్రారంభంలో హరీశ్‌కుమార్ గుప్తాను ప్రభుత్వం ఇన్‌చార్జి డీజీపీగా నియమించిన విషయం తెలిసిందే. ఆయన



పనితీరు సంతృప్తికరంగా ఉండడంతో ఆయననే పూర్తిస్థాయి డీజీపీగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది. నియామక ఉత్తర్వులు జారీ చేసిన రోజు నుంచి రిటైర్‌మెంట్ వయసుతో సంబంధం లేకుండా రెండేళ్లపాటు హరీశ్‌కుమార్ గుప్తా ఈ పదవిలో కొనసాగుతారు.

# ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం.. ఎవరినీ వదిలిపెట్టదు

**అమిత్ షా హెచ్చరిక**

"పిరికితనంతో చాటుగా వచ్చి దాడి చేసి ఇది తమ గొప్ప విజయమని ఎవరైనా భావిస్తే ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం. ఎవరినీ విడిచిపెట్టదు" అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరించారు.ఉగ్రవాదంపై పోరాటంలో కేవలం 140 కోట్ల మంది భారతీయులే కాకుండా యావత్ ప్రపంచం భారత్‌కు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. "ప్రపంచంలోని అన్ని దేశాలు సంఘటితంగా ఈ పోరాటంలో భారత ప్రజలతో నిలబడుతున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదని అమిత్ షా పునరుద్ఘాటించారు. "ఈ దుశ్చర్యలకు పాల్పడిన వారికి కచ్చితంగా తగిన శిక్ష లభిస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

# కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

**ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌కు కేటీఆర్‌కు ఆహ్వానం**

**జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో సదస్సు**

**ముఖ్యవక్తగా పాల్గొనాలని నిర్వాహకుల విజ్ఞప్తి**

హైదరాబాద్:**మే1(జర్నలిస్ట్ వార్త):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వేదికపై ప్రసంగించనున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వార్షిక సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొనాలని నిర్వాహకులు ఆయన్ను ప్రత్యేకంగా ఆహ్వానించారు.'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే అంశంపై ఈ సదస్సు



జరగనుంది. ఈ సమావేశంలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఆచార్యులతో పాటు వివిధ దేశాల నిపుణులు పాల్గొంటారు. భారతదేశ ప్రగతి ప్రస్థానం, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలు, సాంకేతికత ఆధారిత అభివృద్ధి నమూనాపై కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను పంచుకోనున్నారు. యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతిపెద్ద కార్యక్రమాల్లో ఒకటైన ఈ ఫోరమ్, భారతదేశ పురోగతిని ప్రపంచానికి చాటే వేదికగా నిలుస్తుంది. కేటీఆర్ అనుభవాలు అంతర్జాతీయ నిపుణులకు, విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని ఫోరమ్ వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠి ఆశాభావం వ్యక్తం చేశారు.

# అవి కాంగ్రెస్ ఐటీ సెల్ వికృత చేష్టలు:హరీష్ రావు

హైదరాబాద్:**మే1(జర్నలిస్ట్ వార్త):**
కాంగ్రెస్ ఐటీ సెల్ కు, కాంగ్రెస్ పార్టీ నేతలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఓ పత్రికా క్లిప్‌లో హరీష్ రావు బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోవడం, కొత్త పార్టీ పెట్టడం, బీజేపీలో చేరడం ఏదో ఒకటి జరగడం తథ్యం అని వార్తను రాసి..దానిని కాంగ్రెస్ ఐటీ సెల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీనిని కాంగ్రెస్ నేతలు షేర్ చేసూ. హరీశ్ రావుకు ట్యాగ్ చేశారు. కాగా కాంగ్రెస్ చేస్తున్న ఈ ప్రచారంపై స్పందించిన హరీష్



రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై,ఆ పార్టీ ఐటీ సెల్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయర ఎక్స్ ద్వారా స్పందిస్తూ' పాలన చేతగాదు, సమాధానం చెప్పే దమ్ము లేదు, కానీ దుష్ప్రచారంలో నెంబర్ వన్ కాంగ్రెస్. తెలంగాణ కాంగ్రెస్ ఐటీ సెల్ ద్వారా చేస్తున్న ఇలాంటి వికృత చేష్టలు దివాలాకోరు, దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఇలాంటి చిల్లర చేష్టలు మానుకోకపోతే, చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తమని హెచ్చరిస్తున్నాం.' అని రాసుకొచ్చారు.

# కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

- తెలంగాణ ప్రజలకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
- పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



**ములుగు/మే1(జర్నలిస్ట్ వార్త):** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యములో జెండా కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హాజరై ఎర్రజెండా ఆవిష్కరించారు. సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో కార్మికులకు రోజుకు 8 గంటల పని దినాల కోసం పోరాటం చేసిన రోజును మేడే దినముగా జరుపుకుంటున్నారు. దోపిడీ నుంచి విముక్తి పొందడానికి కార్మికులంతా పోరాట మార్గాన్ని ఎంచుకుని హక్కులను సాధించుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం కార్మికులకు వర్తిస్తున్న ప్రతి హక్కును పోరాటాల ద్వారనే సాధించుకున్నారని తెలిపారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను 4 కోడ్‌లుగా కుదదించి, కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు వివిధ పార్టీల కార్మిక సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి అంకిత్ సర్వ ను మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్ న్యాయవాద బృందం

**నర్సంపేట/మే1(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట కోర్టులో కొత్తగా వచ్చిన జూనియర్ సివిల్ జడ్జ్,జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అంకిత్ సర్వ ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిదేల.సంజయ్ కుమార్ కార్యవర్గం,న్యాయవాద బృందం



మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చము ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్బంగా జడ్జి అందరికి కృతజ్ఞతలు తెలిపి పెండింగ్ కేసులు సత్వర పరిస్కారము చేస్తానని హామీ ఇచ్చారు, కార్యక్రమంలోసీనియర్ న్యాయవాదులు తండా. సారంగపాని, తోగరు నరసింహారెడ్డి,కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవి,నారగోని రమేష్, సిలువరు కిరణ్ కుమార్, ఠాకూర్ సునీత, అంబటి రాజ్ కుమార్, బోట్ల. పవన్ఉపాధ్యాక్షులు. కొంగరి. రాజు కోశాధికారి. దాస్యం. రంగనాధ స్వామి, ఈ సి మెంబెర్స్ కంసాని అశోక్, మంకాలి ప్రభాకర్, నాగుల రమేష్, కందకట్ల వీరేశ్, స్రవంతి భూక్య సురేష్ తదిరులు ఉన్నారు.

## పర్వతగిరిలో ఘనంగా మేడే వేడుకలు

పర్వతగిరి/మే1(జర్నలిస్ట్ వార్త): సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం మే డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు నకిరేకంటి రామచందర్ హాజరయ్యారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ




ఆఫీస్ వద్ద గౌరవ అధ్యక్షులు మేడిశెట్టి కర్ణాకర్ జెండా ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు నకిరేకంటి రాంచందర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న శ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మా యొక్క న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్జల మౌనిక, పుల్లూరు దిలీప్ గౌడ్, వడ్డే కుమార్ స్వామి, చిదురు రజిని బాబు, రాజు, ఈదల వెంకన్న, ఇస్లావత్ వెంకన్న కొయ్యల ప్రభాకర్ కొమురయ్య వెంకన్నచిదురు రవి సిరికొండ నాగరాజు యాకమ్మ ఎల్లమ్మ లక్ష్మి మైబు పసునూరి మహేందర్ వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో ఘనంగా మేడే ఉత్సవాలు.



**ములుగు/మే1(జర్నలిస్ట్ వార్త):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సీఐటీయూ మండల కార్యదర్శి కావిరి సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం మేడే దినోత్సవం సందర్భంగా మేడే జెండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా యుటీఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు పొడెం సమ్మయ్య, ఎస్ఎఫ్ఐ. ములుగు జిల్లా కార్యదర్శి టిఎల్ రవి. లు హాజరై మాట్లాడుతూ ఎర్రజెండా ప్రపంచంలోని 192. దేశాల్లో రెపరెపలాడుతుందన్నారు. దోపిడి అసమానతలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని వారు అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కి 12 గంటల పని దినాలు తీసుకురావడం కోసం ప్రయత్నిస్తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులందరూ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్బంగా అమరవీరుల స్ఫూర్తితో ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ మండల కమిటీ అధ్యక్షురాలు పాప, అంగన్వాడీ మండల కమిటీ అధ్యక్షురాలు సూరమ్మ, భవన కార్మికులు హమాలీ కార్మికులు రాంబాబు, లేగల నగేష్, భవిత్ కిషన్,కావేరి భక్కయ్య, జనగాం మల్లేష్,సమ్మయ్య,వాసంపల్లి రాజేష్, భైరేష్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే వారికి ఎల్లవేళలా ప్రశంసలు లభిస్తాయి.

-పసుపులేటి పదవీ విరమణ -సభలో ఆర్టీసీ డిఎం రాజ్యలక్ష్మి







**సత్తుపల్లి/మే1(జర్నలిస్ట్ వార్త):** ప్రజల కోసం పనిచేసే వారికి అన్నివేళలా అన్ని వర్గాల నుంచి ప్రశంసలు లభిస్తాయని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి అన్నారు.గురువారం విశ్వశాంతి విద్యాలయంలో విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న పసుపులేటి సుబ్బారావు ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగాసుబ్బారావు ఆర్టీసీలో వివిధ హోదాలలో అంకితభావంతో సంస్థ అభివృద్ధికి అలుపెరగని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.దీనికి ప్రతిఫలంగా 7సార్లు ఆయన ఆర్టీసీ అధికారుల నుంచి అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు.కుటుంబ బాధ్యతలు , ఉద్యోగ బాధ్యతలు విజయవంతంగా నిర్వహించడంతోపాటు ఆర్థికంగా వెనకబడిన తన బంధువుల పిల్లలకు ఆశ్రయం కల్పించి వారి ఉన్నత చదువులకు తోడ్పాటు అందించి తద్వారా వారు మంచి స్థానంలో నిలబడటానికి సుబ్బారావు, సుశీల దంపతులు చేసిన కృషిని అభినందించారు.సహాయ డిపో మేనేజర్ విజయ శ్రీ మాట్లాడుతూ ఆర్టీసీ కండక్టర్ గా, ఏడిసిగా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా సుబ్బారావు సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎంఎఫ్ సాహితి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఎస్ వి సి హాస్పిటల్ లో

# వైద్యం వికటించి మహిళ మృతి


















**సత్తుపల్లి/మే1(జర్నలిస్ట్ వార్త):** వైద్యం వికటించి మహిళా మృతి చెందిన ఘటన సత్తుపల్లిలో గురువారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం కోటపాడు గ్రామానికి చెందిన పామర్తి జోత్స్న (23) మారేశ్వరరావు దంపతులు.జ్యోత్స్న సత్తుపల్లి పట్టణ పరిధిలోని ఎన్ వి ఆర్ కాంప్లెక్స్ సమీపంలో ఎస్ వి సి హాస్పిటల్ లో వైద్యం వికటించి మృతి చెందింది. రెండు సంవత్సరాల క్రితం మొదటి కాన్పులో పాప రష్మిక జన్మించగా, ఇటీవల రెండోసారి గర్భం దాల్చగా గర్భ పరీక్షల నిమిత్తం సత్తుపల్లిలోని ఆల్ఫా స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు జోష్నాను పరీక్షించి గర్భసంచిలోని గర్భం నిలబడలేదని వెంటనే ఆపరేషన్ చేయాలని మీరు ఏ హాస్పిటల్ కి వెళ్లిన ఫలితం ఉండకపోవచ్చని చెప్పారు. మా ఎదురుగా ఉన్న హాస్పిటల్లోకి వెళ్లి సర్జరీ చేయించుకుంటే జోష్నాకు ఎటువంటి ప్రమాదం ఉండదని నమ్మబలికి వెంటనే సర్జరీ చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఆ పక్కనే ఎస్ వి సి హాస్పిటల్లో బుధవారం రాత్రి మొదటి విడత ఫీజు నిమిత్తం 40 వేలు చెల్లించి జాయిన్ అవ్వగా.... బ్లడ్ తక్కువగా ఉంది బ్లడ్ ఎక్కించాలని బ్లడ్ ఎక్కించి బుధవారం రాత్రి 11:30 గంటల సమయంలో సర్జరీ నిర్వహించారు. మరుసటి రోజు ఉదయం 11 గంటలకు వైద్యం వికటించడంతో ఆ మహిళ మృతి చెందింది. డాక్టర్ మృతదేహాన్ని ఒక గదిలో పెట్టి తాళం వేసి కనీసం బంధువులకు కూడా మృతదేహాన్ని చూపించకుండా పెద్ద మనుషుల సమక్షంలో చర్చలు జరుపుతున్నారు. వారి సొంత గ్రామం కోటపాడు నుంచి సుమారు 100 మంది బంధువులు రావడంతో ఆస్పత్రి పై దాడికి ప్రయత్నించగా హాస్పటల్లో నిర్వాహకులు మరికొందరు ప్రముఖులు కలిసి ఆసుపత్రిలో చర్చల పేరుతో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7:00 వరకు ఇప్పటివరకు కనీసం మృతదేహాన్ని భర్తకు కూడా చూపించకుండా భద్రపరచడం దారుణమని చర్చల పేరుతో కాలయాపన చేయటం ఏమిటని బంధువులు ప్రశ్నిస్తున్నారు. గురువారం ఉదయం మహిళా మృతి చెందగా బంధువులు స్థానిక పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం ఒంటిగంటకు ఫిర్యాదు చేశారు.కన్నతల్లి మరణం తెలియక బిక్క మొహంతో చిన్నారి.సత్తుపల్లి కి వైద్య సేవల నిమిత్తం తన కన్నతల్లితో వచ్చిన చిన్నారి రెండు సంవత్సరాల రస్మిక కన్నతల్లి మరణించిందని వార్త తెలియక దిక్కులు చూస్తూ బిక్క మొహంతో దుఃఖిస్తుంది. ఇది చూసిన బంధువులు కంటతడి పెడుతున్న ఆసుపత్రి నిర్వాహకులు మాత్రం మృతదేహాన్ని గదిలో పెట్టి గదికి తాళం వేసి నలుగురు కాపాదారులని ఉంచడం దారుణమని చూసిన ప్రతి ఒక్కరు ఆసుపత్రి నిర్వహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కన్నతల్లి కి ఏమైందో తెలియక కన్న తల్లి కనపడుతుందేమో అని బిక్క మొహంతో ఆ చిన్నారి ఎదురుచూడటం అక్కడున్నవారు చూసి కంటతడి పెట్టుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగవంతం చేయండి.

- నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి సీతక్క







**ములుగు/మే1(జర్నలిస్ట్ వార్త):** గోవిందరావుపేట మండలం రాఘవ పట్నం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసిక్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న పొన్నం రవీందర్, ధనసరి లింగయ్య, కృష్ణ వేణి కోరం రామ్ మోహన్ లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని అన్నారు. 2వ, దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే నాలుగేళ్లలో గూడు లేని ప్రతి పేదోడికి ఇల్లు నిర్మించాలని, ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేయబడతాయని తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క బోర్ వేల్ ను ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎం పి ఓ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో మేడే ఉత్సవాలు




గణపురం/మే1(జర్నలిస్ట్ వార్త): మేడే సందర్భంగా గురువారం హమాలి కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. గణపురం మండల కేంద్రంలోని అన్ని గ్రామంలో ఉన్న కార్మికులు కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకొన్నారు. ఎర్ర జెండా పాటలు పాడి స్తూపల వద్ద జెండాలను ఆవిషరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కోలేపాక సారయ్య సామర్ల ఐలయ్య తిక్క కిరణ్ కొయ్యడ రమేష్ కోయిల కార్తీక్ ఆరాముల్లా సుమన్ జన్న కిరణ్ బోట్ల సుధాకర్ రొంటలా సురేష్ గుండాల భద్రయ్యా అరేలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



నర్సంపేట/మే1(జర్నలిస్ట్ వార్త):
నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభను చాటారు. తాళ్లపల్లి నికిత 530 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. బోరగాని మనస్విని 528, ఎండీ. చాందిని 527, బీ రుచిత 521 తరువాతి స్థానాల్లో ఉన్నారు. దాదాపుగా పది మందికి పైగా 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ఉన్న వసతులతోనే ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఇటుకాలపల్లి పాఠశాల నడుస్తుండటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు పీ రమాదేవి ఆధ్వర్యంలో అభినందించారు. పట్టుదలతో మరింత కృషి చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ శ్రీమతి పొన్నం మహేశ్వరి, సీనియర్ ఉపాధ్యాయులు కిరణ్, సుధాకర్, రఘుపతి, వెంకటయ్య, పూర్వ విద్యార్థి మొదటి బ్యాచ్ టాఫర్ నాంపల్లి మురళీధర్, సీఆర్పీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మేడేను ఘనంగా జరుపుకున్న దామరచర్ల కార్మిక సంఘం







**దామరచర్ల/మే1(జర్నలిస్ట్ వార్త):** దామరచర్ల మండలంలో ప్రపంచ కార్మిక దినోత్సవం ను గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కార్మిక సంఘం అధ్యక్షుడు దేరంగుల దుర్గయ్య ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు ప్రతి కాలనీలో ఎర్రజెండ ఎగరవేసి మండలం మొత్తం ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి అండగా నిలిచేది ఎర్రజెండే అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్మికులు హాజరై ఘనంగా నిర్వహించారు.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు ఇళ్ల జాబితాను తక్షణమే అందజేయాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/మే1(జర్నలిస్ట్ వార్త):** అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు ఇళ్ల జాబితాను తక్షణమే అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం అకాల వర్షాలు, దెబ్బతిన్న ఇండ్లు, పంటలు వాతావరణ శాఖ యాప్ ద్వారా రైతులకు తక్షణ సమాచారం అందచేయుట తదితర అంశాలపై రెవెన్యూ, డిఆర్డీఓ, పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల వల్ల ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. డిఆర్డీఏ, సహకార శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, మాయిచర్స్, టార్పాలిన్లు, గన్నీలు, వేయింగ్ యంత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు తక్షణ సహాయ సహకారాలు అవసరమని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ నుండి వచ్చే సూచనలు, సలహాలు యాప్ ద్వారా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేయాలని, తద్వారా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంటలు నష్టం వివరాలను వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ఇండ్ల నష్టం అంచనాలను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిహారం కొరకు సిఫారసు చేసేందుకు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో నష్టపోయిన కుటుంబాల వివరాలు, పంటల నష్టం వివరాలను సమగ్రంగా పంపించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు, పాక్స్ సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్





**భూపాలపల్లి/మే1(జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రజా భరోసా వాలీబాల్ క్రీడలు పలిమెల మండల కేంద్రంలో గురువారం ఘనంగా ముగిసాయి. ఈ క్రీడా పోటీల్లో చత్తీస్గడ్, బీజాపూర్, మహారాష్ట్ర, గడ్చిరోలి, క్రీడాకారులతోపాటు ములుగు, భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు పాల్గొనగా ములుగు జిల్లా పస్రా మండలం రంగాపూర్ జట్టు విజేతగా నిలిచింది. మహదేవ్పూర్ మండలం అంబటిపల్లి జట్టు విజేతగా రన్నరప్ గా నిలవగా, మూడవ స్థానం లో భూపాలపల్లి జట్టు నిలవగా, మహారాష్ట్ర గచ్చిరోలి జిల్లా గుమ్మలకొండ జట్టు కన్సోలేషన్ బహుమతి గెలుపొ%శీ%దింది . విజేతలుగా నిలిచిన జట్లకు నిలిచిన జట్లకు ట్రోఫీలు, మెడల్స్, మెమొంటోలతో పాటు నగదు బహుమతిని ఎస్పీ కిరణ్ ఖరే అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు సక్సెస్ కృషి చేసిన పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు. క్రీడల వల్ల యువతలో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం, ఏకాగ్రత పెరుగుతుందని, అటవీ గ్రామాల్లో ఉన్న యువత ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడలు ఉపయోగపడతాయని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోవాలని, క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. అంతకుముందు పలిమెల మండలంలోని వివిధ గ్రామాల యువతకు ఎస్పీ వాలిబాల్ కిట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, ఎస్సై లు రమేష్, మహేంద్ర కుమార్, తమాషా రెడ్డి, వాలీబాల్ మ్యాచ్ రేఫరిలు వెంకటేశ్వర్లు, హనుమంతు, శేఖర్, నవీన్ పోలీసు సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మచేతి ఆవకాయ ముద్ద అమృతం

### -పొంగులేటి మాధురి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం/మే1(జర్నలిస్ట్ వార్త):** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి చేతి ఆవకాయ అమృతం లాటిది. వేడి వేడి అన్నంలో కాస్తంత ఆవకాయ పచ్చడి, నెయ్యి వేసుకొని తినడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలవాటు. అందుకే వేసవి కాలం వచ్చిందంటే చాలు. చాలామంది తమ అమ్మగారింటి నుంచి వచ్చే ఆవకాయ పచ్చడి కోసం ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకంటారా..? అమ్మగారింటి నుంచి ఆవకాయ పచ్చడి రావడం సహజం, కానీ అదే ఆవకాయ పచ్చడి మంత్రి సతీమణి చేతుల మీదుగా తయారై మనం తినే పల్లెంలోకి వస్తే ఆ సంతోషమే వేరు కదా! ఈ విషయంలో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసుకు వచ్చే అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అదృష్టవంతులనే చెప్పాలి. ఇంతకీ విషయమేమిటంటే. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు. స్వయంగా మాధురి క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడి కాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు. ఇలా తయారైన పచ్చళ్లను ఏం చేస్తారో తెలుసా..? మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ సందర్భంగా మంత్రి సతీమణి మాధురి చేతుల మీదుగా తయారైన మామిడి కాయ పచ్చడిని కూడా వడ్డిస్తుంటారు. అంతేకాదు పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్, క్యాంపు ఆఫీసు, హైదరాబాద్ లోని తమ ఆఫీసుల సిబ్బందికీ జాడీల కొద్దీ పచ్చళ్లు పంపిస్తుంటారు. మరికొన్ని జాడీల పచ్చళ్లను తమ వియ్యంకుల కుటుంబాలకు, సమీప బంధువులకు కూడా పంపిస్తుంటారు. ఇలా ఏటా పచ్చళ్ల తయారీ ప్రక్రియను మంత్రి సతీమణి మాధురి ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

# ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానమే లేదు

### - ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా బోధన- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క









**ములుగు/మే1(జర్నలిస్ట్ వార్త):** ఉపాధ్యాయులు లేకపోతే సమాజానికి జ్ఞానమే లేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. విద్య బోధన చేసే ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదని, జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేయడంతో రాష్ట్రంలో 8వ, స్థానంలో నిలిచిన ములుగు జిల్లా విద్యార్థినీ విద్యార్థులను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.63 శాతం విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, రానున్న విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. చిన్నతనం నుండే ఉత్తమ విద్యను అభ్యసించి అనుకున్న స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందినప్పుడే కుటుంబాలను పోషించుకుంటారని, ఆస్తి ఉంటే గుంజుకునే అవకాశం ఉంటుందని విద్యను ఎవరు గుంజుకునే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఇప్పటికే జిల్లాలోని 10 పాఠశాలలకు 100 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, ఏఈ పరిజ్ఞానంతో విద్యా బోధన జరుగుతున్నదని, రానున్న రోజులలో జిల్లాలోని మరికొన్ని పాఠశాలలకు 150 కంప్యూటర్ లను అందచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులలో ప్రతిభను పెంపొందించడానికి చర్యలు తీసుకున్నామని, దీనిలో భాగంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడడం తనను ఎంతగానో ఆకట్టుకున్నదని అన్నారు. భవిష్యత్తులో జీవనోపాధి కోసం ఉపయోగపడే కోర్సులను విద్యార్థులు ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం అవసరంతో పాటు, పెద్దలను గౌరవించే సంస్కారం అలవర్చుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలకు ఫీజులు చెల్లించడంలో ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల తమ పిల్లలను పంపించాలని అన్నారు. ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని తాను సైతం ఇప్పటికీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ విద్యను అభ్యసిస్తున్నానని అన్నారు. మంచి జ్ఞానం పొందిన విద్యార్థులు పది మందికి తమరి జ్ఞానాన్ని పంచాలని, ఏజెన్సీ జిల్లాగా పేరు పొందిన ములుగు జిల్లాలో ఉన్నత స్థానాలు ఎదిగిన వారు తమ సేవలను కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం జిల్లాలో తక్కువ శాతం లో ఉత్తీర్ణత ఉన్నప్పటికీ ఈసారి 97.63 ఉత్తీర్ణత సాధించడం హర్షించదగ్గ విషయమని, ఉత్తమ ఫలితాలు సాధించిన 35 మంది విద్యార్థులలో 25 మంది విద్యార్థినిలు ఉన్నారని, నలుగురు మాత్రమే ప్రవేటు పాఠశాలలు చెందిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సర కాలంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిత్యం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు భగవంతునితో సమానమని ప్రతి ఉపాధ్యాయుడు తమ స్వంత పిల్లలగా చూసుకుంటూ నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి అభినందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక చట్టా ఫలాలు అందరికి సమానంగా అందినప్పుడే

# మే డే లక్ష్యం నెరవేరినట్టు

### - జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు





**భూపాలపల్లి/మే1(జర్నలిస్ట్ వార్త):** కార్మిక చట్టాల ఫలాలు అందరికి సమానంగా అందినప్పుడే మే డే లక్ష్యం నెరవేరినట్టు అని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి,న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ. నాగరాజు అన్నారు. గురువారం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబెడ్కర్, కాకతీయ హమాలీ యూనియన్ ఆఫీస్ ల వద్ద మే డే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యం, భద్రత,పెన్షన్ చాల ముఖ్యమైనవి అని అవి అందరికి అందాలన్నారు. మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల , అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి , ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక , కార్మిక సంఘాల నాయకులు సాయిలు, రమేష్, మహేందర్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ డిగ్రీ పట్టాను అందుకున్న మాలోత్ చందన

**వైరా/మే1(జర్నలిస్ట్ వార్త):**
ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్ కాలేజీ లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ కుమార్తె మాలోత్ చందన, గురువారం ఎంబిబిఎస్ డిగ్రీ పట్టాను అందుకున్నారు.ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ ఫంక్షన్ హాజరైన ఎమ్మెల్యే దంపతులు మాలోత్ రాందాస్ నాయక్ చిన్న కుమార్తె చందన కడప జిల్లాలో ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్ కాలేజీలో మాబ్స్ పూర్తిచేసి డిగ్రీ పట్టా అందుకోవడం సంతోషం గా ఉందన్నారు. తన కుమార్తె ఎంబిబిఎస్ డిగ్రీ పట్టాను అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు, తన కూతురు గ్రాడ్యుకేషన్ వేడుక కార్యక్రమంలో తాను కూడా పాల్గొనడం ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే తన ముగ్గురు పిల్లల్లో ఇద్దరు కుమార్తెలను వైద్య వృత్తిలో, తన కుమారుడిని ఇంజనీరింగ్ లో చేర్పించడం జరిగిందన్నారు.
తన పెద్ద కుమార్తె మాలోత్ గాయత్రి ఆయుర్వేదిక్ వైద్యంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగా, రెండో




కుమార్తె చందన ఎంబిబిఎస్ పూర్తి చేసిందని, తన కుమారుడు మాలోత్ విఘ్నేష్ బీటెక్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. వారిని విద్యావంతులను చేయడంలో తన సతీమణి మాలోత్ లలిత ఎంతో కృషి ఉందని, తాను రాజకీయాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నా భార్య ఎంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని అన్నారు.తనతో పాటు తన పిల్లలు కూడా వైరా నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు శక్తి వంచన లేకుండా చేస్తారని ఆశిస్తున్నట్లు
ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు.
ఎంబిబిఎస్ పూర్తి చేసిన చందనకు పలువురు మంత్రులకు, సహచర ఎమ్మెల్యే లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కడప నగరంలో ఉన్న సూఫీ మందిరం అమీన్ పీర్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. అన్ని మతాల ప్రజలచే సందర్శింపబడే ఈ మందిరం అత్యంత ప్రఖ్యాతి చెందినది. సామాజిక సామరస్యానికి ప్రతీక అయిన ఈ మందిరం అన్ని రోజుల్లో తెరిచే ఉంటుంది ఈ మందిరాన్ని సందర్శించడం చాలా ఆనందంగా ఉందని ఇక్కడ ప్రార్థనలు చేయడం కూడా సంతోషాన్ని కలిగించిందని ఇక్కడ ఆలయ సిబ్బంది ప్రత్యేక స్వాగతం పలికారని వారికి మరి ధన్యవాదాలు తెలిపారు. వారితోపాటు ఈ జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న మా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా నాతోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు నాకు చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇంతేనా..?



**-అర్హులకే ఇండ్లు ఇవ్వాలన్న లక్ష్యానికి తూట్లు -నచ్చిన వాళ్ళకే ఇండ్లు కేటాయింపులు**
**-ఇండ్లు రాక గగ్గోలు పెడుతున్న అసలైన లబ్ధిదారులు -పరిశీలించి న్యాయం చేయాలని వేడ్కోలు**



**కల్లూరు/మే1జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదలకు గూడు, నీడకి ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాల ప్రజలలోని అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందజేయడంలో ముందుంటుంది. గతాన్ని పరిశీలిస్తే మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో గాని ఎవరైతే అర్హులు ఉన్నారో ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కి ఉంది. అదే సదుద్దేశంతో ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం గత 10 ఏళ్లలో నిరుపేదలకు ఇండ్లు లేక నానా అవస్థలు పడ్డారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్ళను పారదర్శకత కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను వేసి నిజమైన అర్హులను గుర్తించాలని సూచించింది. ఇందిరమ్మ మోడల్ హౌస్ శంకుస్థాపన కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి పార్టీలకు అతీతంగా ఎవరైతే అర్హులు ఉన్నా రో వారికే ఇండ్లు కేటాయించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కానీ ప్రస్తుతం మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో మంత్రి మాటలను బేకాతర్ చేస్తూ ఇష్టమొచ్చినట్లుగా వారికి నచ్చిన వారికి ఇండ్లు కేటాయిస్తున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అర్హత జాబితాలో ఉండి తమకు ఇల్లు వస్తుందని తమ కష్టాలు తీరిపోతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిజమైన లబ్ధిదారులకు చుక్కెదురైంది. భూమి ఉండి సొంత భవనం కలిగిన వారికి ఇల్లు కేటాయిస్తూ అస్సలు ఇల్లు, భూమిలేని నిరుపేదలను వదిలేయడం ఇందిరమ్మ రాజ్యానికి మచ్చ తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే అర్హత లేని వాళ్ళకి కేటాయించారని మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో కార్యదర్శికి ఫిర్యాదు చేశారు.పట్టణంలో తమ అనుచరులకు ఇల్లు రాలేదని ఇరువర్గాలు ఘర్షణ పడిన సంఘటన చోటుచేసుకుంది. ఇదే పరిస్థితి చిన్నకోరుకొండి గ్రామంలో ఏర్పడింది. దాదాపు 35 మంది ఇల్లు లేని నిరుపేదలున్నారని ఒక్కో ఇంట్లో మూడు కుటుంబాలు జీవిస్తున్నారని,గత వర్షాలకు గోడలు కూలి నిరాశ్రయ స్థితిలో ప్రభుత్వ పాఠశాలలో తలదాచుకున్న కుటుంబాలను సైతం వదిలేశారని, చిన్నపాటి వర్షాలకు ఇల్లు కురుస్తూ చిన్న పిల్లలతో అవస్థలు పడుతున్న మాపై దయ చూపడం లేదని ఆవేదన చెందుతున్న దీనస్థితి గ్రామంలో కనబడుతుంది. ఒక్క చిన్నకోరుకొండి గ్రామమే కాకుండా మండలంలో దాదాపు ఇదే పరిస్థితి ఉందని అంటున్నారు.ప్రజా ప్రభుత్వంగా ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పునః పరిశీలించి నిజమైన లబ్ధిదారుల జాబితాను ఎంపిక తయారు చేసే బాధ్యతను అప్పగిస్తే వచ్చిన అధికారులు తూతూ మంత్రంగా సర్వే చేసి వెళు తున్నారని తెలిపారు. గ్రామస్థాయిలో జరుగుతున్న వ్యవహార శైలిని ఉన్నత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని కోరుతున్నారు. ఇదేనా..? ఇందిరమ్మ రాజ్యమంటే అంటూ తమ బాధను ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ -ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**





భూపాలపల్లి/మే1(జర్నలిస్ట్ వార్త): ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. గురువారం కాటారం మండలం, ధన్వాడ గ్రామంలో బొడిగె భాగ్య, చేకుర్తి పావని, ఆత్కూరి దుర్గ, తాటి పల్లవి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు మొదటి విడతలో 1733 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమాన్ని మొదలు పెట్టి దిగ్విజయంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నిరుపేదలు ఇల్లు కట్టుకోవాలని కన్న కలలు గత 10 సంవత్సరాలలో నెరవేరలేదని అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేయలేదని, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూశారని, అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇంటి స్థలాలు ఉండి ఇండ్లు లేని వారిని ఎంపిక చేశామని మంత్రి వివరించారు. ఇండ్ల నిర్మాణాలను సబ్ కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. నిర్మాణంలో ఎప్పటికప్పుడు ఇండ్ల ప్రగతి ఫోటోలు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, తప్పుడు ఫోటోలు పోస్ట్ చేస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏఐ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం 400 నుండి 600 ఎస్ఎఫ్టి వరకు పరిమితి ఉందని, కొలతలు పెంచడానికి అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.



తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కులగణన కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేసామని తెలిపారు. ఎన్ని విమర్శలు ఎన్ని అడ్డంకులు కల్పించిన ఆలోచన చేసిన విధంగా ప్రభుత్వం లెక్క చేయక, ఎలాంటి ఇబ్బంది జరగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సర్వేను అడ్డుకోవాలని చూసిన వాళ్ళు లబ్దిపొందాలని చూడటం అవివేకమని ఆయన స్పష్టం చేశారు. సర్వే కార్యక్రమం విజయవంతంగా ముగిసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశ వ్యాప్తంగా సర్వే చేయుటకు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఎమ్మా పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను హైదరాబాద్, ఢిల్లీకి పంపిస్తానని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి
బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే విధంగా పెద్ద ఎత్తున అవగహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడి లోకిలాల్,
డిఆర్డిఓ నరేష్, డిపిఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు,
తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు ఎంపీఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**రాయపర్తి/మే1(జర్నలిస్ట్ వార్త):**భారతీయ జనతా పార్టీ రాయపర్తి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్ బస్టాండ్ సెంటర్ లో మండల అధ్యక్షుడు అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం బిజెపి నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నూనె అనిల్ మాట్లాడుతూ ఈ స్వాతంత్రం వచ్చిన కాలం నుండి భారతదేశంలో కులగనన జరగలేదని కానీ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులగనన కు క్యాబినెట్లో ఆమోదం తెలపడం జరిగిందని అన్నారు.భారత దేశంలో బడుగు బలహీన వర్గాలకు అభ్యుదయం వైపు అడుగులు వేయాలని భారతీయ జనతా పార్టీ బలంగా కోరుకుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి,యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్,మండల నాయకులు మందపురి రాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్, యువమోర్చా నాయకులు బండారు దినేష్, జక్కుల సందీప్ యాదవ్,నరేష్, శివ నేత్ర,రాజు, వెంకటేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సోమయ్య కుటుంబాన్ని పరామర్శించిన పరుపాటి



**రాయపర్తి/తొర్రూరు/మే 1(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం గోపాలగిరి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనపురం సోమయ్య ఇటీవల వడదెబ్బతో మరణించగా గురువారం వారి చిత్రపటానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి నివాళ్లు అర్పించి,కుటుంబాన్ని పరామర్శించి,5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ టౌన్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ధర్మారపు కిరణ్,పెరటి మురళి కృష్ణ రెడ్డి, రాయిశెట్టి వెంకన్న, చెర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు జీనుగా అనంత రెడ్డి,గోపాలగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారపు యాకుబ్,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఫౌండేషన్ ప్రతినిధులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి,గజావెల్లి ప్రసాద్,ఎల్లస్వామి, జాటోత్ అనిల్, చందు లక్ష్మణ్, రాజేష్, నేతవత్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల సేవలు అభినందయం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి/మే1(జర్నలిస్ట్ వార్త):**విద్యుత్ అధికారుల సేవలు అభినందనీయ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం రాత్రి జిల్లాలో కురిసిన అకాల వర్షాలు మరియు ఈదురు గాలులకు విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు దెబ్బతిని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాత్రివేళల్లో విద్యుత్తు పునరుద్ధరణ పనులు చేపట్టిన విద్యుత్తు అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను అభినందించారు.విద్యుత్ విభాగం సిబ్బంది అర్ధరాత్రి నుండే విరిగిన విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు, విద్యుత్ తీగలు సరిచేయడం వంటి చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాకు త్వరితగతిన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేపట్టిన చర్యల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అకాల వర్షాలు వస్తున్నాయని విద్యుత్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తడిసిన గోడలకు విద్యుత్ షాట్ సర్క్యూట్ జరిగే అవకాశాలున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదేని విద్యుత్ సమస్య వస్తే విద్యుత్తు అధికారులను సంప్రదించాలని సూచించారు.

# రాయపర్తిలో ఘనంగా మే డే వేడుకలు

**రాయపర్తి/మే1(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని కొండూరు గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు నేరెళ్ల మహేష్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్ఐ కొంగ శ్రవణ్ కుమార్ పాల్గొని జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ కార్మికులు చెమట చుక్కలను దారబోస్తేనే ప్రపంచం ముందుకు సాగుతుందని అన్నారు.మే డే ఐక్యత పోరాటాలకు నిదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నేరెల్లి రాములు,ఉపాధ్యకుడు చౌద సుధాకర్,కోశాధికారి పూస సత్తయ్య,కటారి ఏసుబాబు,బార్ల యాకయ్య,ల్యాదెళ్ళ దర్గా స్వామి,ల్యాదెళ్ళ కాశీవిశ్వనాథ్,ఒంగూరు దేవి,ల్యాదెళ్ళ అనిల్,నేరెల్లి సమ్మయ్య,యాకుబ్,రామారాపు బాబు,అనీష్,నేరెల్లి బిక్షపతి,షేక్ మహమ్మద్,నందనబోయిన రవి, అలిజన్, పూస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు




**నర్సంపేట/మే1 జర్నలిస్ట్ వార్త):** ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా చట్టాల సవరణను చేయడం సరికాదని బి ఆర్ టి యు రాష్ట్ర నాయకురాలు నల్లా భారతి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. గురువారం139 వ మేడే ను పురస్కరించుకొని బి ఆర్ టి యు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్, మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, ముందు ప్రైవేట్ స్కూల్స్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో నెహ్రూ బొమ్మ, దగ్గర ఐస్ క్రీమ్ కార్మికుల ఆధ్వర్యంలో పాత ఎమ్మార్వో ఆఫీస్, ముందు రిక్షా కార్మికులు, షాపు గుమస్తాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ఘనంగా మేడే ఉత్సవాలు జరిపి మేడే జెండాలు ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న 42 రకాల కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లుగా చేస్తూ పార్లమెంటులో చట్టాలు చేయడం సరికాదని దీనికి వ్యతిరేకంగా ఈనెల 20న దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత కార్మికులు సంఘటితమై సమ్మె చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అమలు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ దాడువా యూనియన్ రాష్ట్ర నాయకులు పెరమండ్ల రవి జిల్లా అధ్యక్షుడు నాయిని వేణు చంద్ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచెర్ల శీను డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ నాయకులు అన్నం రాజు గాండ్ల రాములు కదారి అనిల్ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసి నర్సింగరావు గడ్డం సమ్మయ్య అధ్యక్షుడు అల్వాల రాజు రిక్షా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు వేడిగా శ్రీనివాస్ ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు రాజు ఐస్ క్రీమ్ యూనియన్ అధ్యక్షుడు అన్న బోయిన రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

### -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్




**నర్సంపేట/మే1(జర్నలిస్ట్ వార్త):** మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ పిలుపునిచ్చారు. గురువారం మేడే సందర్భంగా నర్సంపేట పట్టణంలో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 14 సెంటర్లలో ఎర్ర జెండలు ఆవిష్కరణల కార్యక్రమాన్ని చేయడం జరిగింది. అనంతరం అంబెడ్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ చికాగోనగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన విరోచిత పోరాటంలో కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులకు గుర్తుగా ఎర్రజెండా వెలిసిందని ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంకలాల నుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని ఆ మేడేను కార్మిక వర్గం ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని వారి హక్కులకు భంగం వాటిల్లిన సందర్భంలో ఆ ప్రభుత్వాల మీద పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు భారతదేశానికి స్వతంత్రం వచ్చే 76 వసంతాలు గడిసిపోతున్న కేంద్రంలో 11 సంవత్సరాల కాలంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తుందని అలాగే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల శ్రమదోపిడి పెరిగిందని పెట్టుబడిదారీ వర్గాలకు కార్మికుల శ్రమను అదనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాల సవరణతో పాటు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న పని గంటల తగ్గింపును ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ఆశాలు అంగన్వాడి ఇతర రంగాల కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచకపోవడం దారుణమని అన్నారు అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ రైతు కూలీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల శ్రమ శక్తిని దోచుకు తింటున్నాయని పాలకవర్గంలో ఉన్నవాళ్లు వేల కోట్ల రూపాయలు సంపాదనకు తెగబడుతూ ప్రజలను అడ్డు విరుస్తూ రాజకీయ పబ్బం కడుపుకోవడం కోసం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను జో కొడుతున్నారని సంక్షేమ పథకాలు ఏ రోజు పేదలకు న్యాయం చేసేటివి కావాలని తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రజలు వెంపర్లాడకుండా దీర్ఘకాలిక సమస్యల సాధన కోసం రాబోయే రోజుల్లో విప్లవాన్ని జయప్రదం చేసుకోవడం కోసం ప్రజలందరూ ఐక్యంగా పోరాడి వారి హక్కులను కాపాడే కార్మిక వర్గానికి రాజ్యాధికారాన్ని ఇస్తే సమస్యలు పరిష్కారమవుతాయి అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు , గడ్డమీద బాలకృష్ణ,కందికొండ రాజు, ఇప్ప సతీష్,ఎండి ఫరీదా,వజ్జంతి విజయ, బిట్ర స్వప్న,కలకోటి అనిల్, ఉదయగిరి నాగమణి, నాయకులు జగన్నాథం కార్తీక్, గణిపాక ఇంద్ర, యాకలక్ష్మి, విలియం కేరి, లక్క రాజు, ఉదయగిరి సరిత, ఐటిపాముల వెంకన్న, కొండి మల్లన్న,పైస గణేష్, మహేష్, దాసరి నరేష్, పాశం శ్రీలత, బాబు ప్రశాంత్, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## 10వ తరగతి విద్యార్థుల ఫలితాలలో
# గురుకుల విద్యార్థుల ప్రభంజనం





**పర్వతగిరి/మే1(జర్నలిస్ట్ వార్త):** పీఎం శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ని విద్యార్థులు ప్రభంజనం చాటారు. పర్వతగిరి మండల కేంద్రంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో గురుకుల విద్యార్థిని కే. ఝాన్సీ 600/567 మార్కులు సాధించి మండలంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ ప్రిన్సిపల్, పి అపర్ణ, వైస్ ప్రిన్సిపల్ జోష్న, స్వాతి, ఉపాధ్యాయుల కృషి వలన మొదటి స్థానంలో నిలిచినానని అన్నారు. ప్రిన్సిపల్, పి అపర్ణ, వైస్ ప్రిన్సిపల్ జోష్న, స్వాతి లు మాట్లాడుతూ పీఎం శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ని విద్యార్థులు 10తరగతి ఫలితాల్లో ప్రభంజనం చాటారని అందుకు గర్వకారణం గా ఉందన్నారు. పట్టుదలతో చదువుతే ప్రతి విజయం మన సొత్తుగా మారుతుందాన్నారు. హాస్టల్ లో ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని తమ జీవితాల్లో వెలుగు నిప్పుకోవాలని సూచించారు. పాఠశాల లో అగ్రస్థానంలో పోషల కీర్తన 558/600, ఆంగోత్ మానస, 555/600, ఓరుగంటి సౌమ్యశ్రీ, 542/600. టెడ్డి పల్లవి,542/600. గడ్డం నిత్యశ్రీ, 524/600.మార్కు సాదించారాని తెలిపారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణి, వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, పేరెంట్స్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి, ఉపేందర్, మేకరి మల్లికార్జున్, పసునూరి భాస్కర్, బిట్రు కరుణాకర్, గోగుల లావణ్య, ఐలపాక స్వప్న, ముజ్జిగా అనిల్, పొనగంటి స్వామి, యాకోబు, కృష్ణ, వీరిని అభినందించారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో 139 వ మే డే

### -కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం





**తల్లాడ/మే1( జర్నలిస్ట్ వార్త):** చికాగో అమరవీరుల స్ఫూర్తితో 139 వ మే డే అని కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదామని తల్లాడ ఏరియా అధ్యక్షులు పటాన్ నాగుల మీరా అన్నారు. గురువారం తల్లాడ మండల కేంద్రంలో టీ యు సి ఐ ఆధ్వర్యంలో 139 వ మే డే అరుణపతాక జెండాను తల్లాడ ఏరియా అధ్యక్షులు పటాన్ నాగుల మీరాఎగరవేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి టియుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ అధిపతులు అంబానీ,ఆదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టేందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం విధించారని వారు అన్నారు. అన్నదాత రైతన్న అంటూ భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను నిరసించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను, అన్యాయాన్ని ప్రశ్నిస్తే, కార్మికుల్ని, నిర్బంధిస్తుందని వారు తెలిపారు. కేంద్ర సర్కార్ ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తూ,ఎమర్జెన్సీని మరిపిస్తోందని వారు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపి, రక్షించాలని, వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 139,వ మేడే సందర్భంగా టి యు సి ఐ. జాతీయ కమిటీ ప్రత్యేకంగా పిలుపునిచ్చిందని వారు తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ, లౌకిక విలువలను పాతరేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వేచ్ఛ భారత్ లో అగ్ర భాగాన ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, డిమాండ్ చేశారు. చికాగో అమరవీరుల అమరత్వం స్ఫూర్తితో మేడే సభలు నిర్వహించి, కార్మిక ఉద్యమానికి సమర శంఖం పూరించాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తల్లాడ ఏన్కూర్ సంయుక్త మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లుటియుసిఐ తల్లాడ ఏరియా కమిటీ నాయకులు డి రమణ సిహెచ్ నరేష్ సిహెచ్ రాఘవ జి నాగయ్య దేవదానం కృష్ణారావు రామకృష్ణ శ్రీను రాఘవ వెంకటేశ్వర్లు రాంబాబు జగన్ కోటేశ్వరరావు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి





**రాయపర్తి/మే1(జర్నలిస్ట్ వార్త):** కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా మండలంలోని మైలారం గ్రామంలో హమాలీ, ట్రాక్టర్ యూనియన్, రాయపర్తి తాపీ మేస్త్రి,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మే డే వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ కష్టాన్నే పెట్టుబడిగా పెట్టి, చెమట చుక్కని చిందించి నెత్తిరుని ధారపోసి ,తమ జీవితాలని త్యాగం చేసి భవిష్యత్ తరాలకు బాటలు వేస్తారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు నెలసరి వేతనాలు చెల్లించాలని అన్నారు. కార్మికులు లేనిదే ఏ పని జరగదని అన్నారు. కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి,బందేల బాలరాజు,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,ఎల్లస్వామి, సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్ గౌడ్, చందు లక్ష్మణ్, ఐత రవి, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల దినోత్సవం రెపరెపలాడిన ఎర్ర జెండా

### - అమరులైన వారి స్తూపాల వద్ద నివాళులు - ఆకర్షణీయంగా కళాకారుల చేత గీత నృత్యాలు








**వరంగల్/మే1(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఎర్ర జెండా రెపరెపలాడింది. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సిఐటియుసి, ఏఐటియుసి అనుబంధ సంఘాలను కలుపుకొని కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామీణ ప్రాంతాల వారిగా జెండా గద్దెలకు రంగులు వేసి, ఎర్రజెండాలు ఆవిష్కరించారు. అనంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, కృషి పట్టుదలతో శ్రమిస్తే ప్రయోజనం లేనప్పుడు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి, పోరుబాటను ఎంచుకున్న ఎందరో అమరులైన వారి స్తూపాల వద్ద కళాకారులు గీత నృత్యాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఆకర్షణీయంగా కళాకారులు ప్రదర్శించిన గీత నృత్యాలతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆకర్షితులైనారు. ఎంతోకాలంగా తమ కుటుంబాలకు దూరమైన బడుగు బలహీన వర్గాల పాలిట శక్తిగా మారి ప్రాణాలు సైతం కోల్పోయిన అమరవీరులను కళాకారులు గుర్తు చేయడంతో ఆయా కుటుంబాలకు చెందిన వారంతా కన్నీరు మున్నేరుగా విలపించారు. కమ్యూనిస్టు పార్టీలలో కీలకపాత్రలను వహించి గ్రామీణ ప్రాంతాలను ఉత్తేజపరిచేందుకు తమ వంతుగా కృషి చేసిన వీరులను కార్మికుల దినోత్సవం గుర్తు చేస్తుంది.

### జెండాను ఆవిష్కరించిన నాయకులు

కార్మికుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామీణ ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీకి చెందిన నాయకులు ఎర్రజెండాలు ఆవిష్కరించి కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకున్నారు. ఈ సందర్భంగా పేద ప్రజల అభ్యున్నతి కొరకు ప్రాణాలు కోల్పోయిన త్యాగమూర్తుల స్మరించుకుంటూ గీతాలు ఆలపించారు. కార్మికుల దినోత్సవ సందర్భంగా అమరులైన ప్రతి ఒక్కరికి నివాళులర్పించారు.

### కళాకారులకు కృతజ్ఞతలు

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న కార్మికుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కామ్రేడ్ మల్లెపాక డ్రైవర్ యాకయ్య స్తూపానికి నివాళులర్పిస్తూ, స్థూపం వద్ద కళాకారుల హడావిడి గ్రామ ప్రజలను ఆకర్షించింది. ఈ సందర్భంగా యాకయ్య కుటుంబ సభ్యులు కళాకారుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. సంవత్సరాల తరబడి ఆయన లేని కొరత ఆ కుటుంబ సభ్యులు కనిపిస్తూనే ఉంది. యాకయ్య సేవలు మరువలేనివని గ్రామస్తులు అంటున్నారు. ఆయన కృషి పట్టుదలతో గ్రామంలో నిరుపేద కుటుంబాలను గుర్తించి అనేకులకు సిపిఐ పార్టీ తరఫున ఇళ్ల స్థలాలను ఇప్పించడం, ఇప్పించిన ఇళ్ల స్థలాల్లోనే పూర్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం, గూడు లేని వారికి నీడను కల్పిస్తూ, ఏ మాత్రం భూమిలేని నిరుపేదలను గుర్తించి ఎంతోమందికి ప్రభుత్వ భూములు కేటాయించేలా కృషి చేయడం ఇలా అనేక ప్రజా ప్రయోజనాలను చేపట్టి, గ్రామస్తులకు మేలు చేశారని మాట్లాడుతున్నారు. ఇలా పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ, పేద ప్రజల ప్రయోజనాల కోసం పాటుపడుతూ అమరులైన యాకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని స్థానికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాకారుల బృందం తదితరులు ఉన్నారు.

# రాజస్థాన్ ఇంటికి..

## ప్లేఆఫ్స్ రేసు నుంచి అవుట్ -100 రన్స్ తేడాతో చిత్తు

## ముంబై వరుసగా ఆరో విజయం





జైపూర్: ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసు నుంచి రాజస్థాన్ రాయల్స్ కూడా వెనుదిరిగింది. గుజరాత్‌పై వారెవా.. అనే రీతిలో చెలరేగిన ఈ జట్టు తమ తర్వాతి మ్యాచ్‌లోనే పూర్తిగా చేతులెత్తేసింది. అటు బౌలింగ్.. ఇటు బ్యాటింగ్‌లోనూ విఫలమై ముంబై ఇండియన్స్ చేతిలో 100 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. దీంతో ఈ జట్టు ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకొంది. అటు తొలి ఐదు మ్యాచుల్లో నాలుగింటిని కోల్పోయిన ముంబై ఇండియన్స్.. ఆ తర్వాత వరుసగా ఆరో విజయాన్ని ఖాతాలో వేసుకోవడం విశేషం. అలాగే 14 పాయింట్లతో పట్టికలో టాప్‌నకు చేరింది. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 2 వికెట్లకు 217 పరుగులు చేసింది. ఓపెనర్లు రికెల్టన్ (61), రోహిత్ (53) అర్ధసెంచరీలు సాధించగా సూర్యకుమార్ (48 నాటౌట్), హార్దిక్ (48 నాటౌట్) వేగం కనబర్చారు. ఆ తర్వాత ఛేదనలో రాజస్థాన్ 16.1 ఓవర్లలో 117 పరుగులకు కుప్పకూలింది. ఆర్చర్ (30) టాప్ స్కోరర్. కర్ణ్, బౌల్ట్‌లకు మూడేసి, బుమ్రాకు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రికెల్టన్ నిలిచాడు.

పేకమేడలా..: తమ చివరి మ్యాచ్‌లో 210 పరుగులను 15.5 ఓవర్లలోనే పూర్తి చేసిన రాజస్థాన్.. ఈసారి 217 పరుగుల ఛేదనలో అతికష్టంగా 100 పరుగులను దాటించి 16.1 పరుగులకే కుప్పకూలింది. కానీ అంతకుముందు ఈ లక్ష్య ఛేదనలో 14 ఏళ్ల ఓపెనర్ వైభవ్ పటిష్ట బౌలింగ్ లైనప్ కలిగిన ముంబైని ఎలా ఎదుర్కొంటాడోనని అంతా ఎదురుచూశారు. కానీ ఎలాంటి అద్భుతాలూ జరుగలేదు. తొలి ఓవర్‌లోనే వైభవ్‌ను పేసర్ చాహర్ డకౌట్‌గా పంపి ఆర్ఆర్‌కు షాకిచ్చాడు. ఇక రెండు సిక్సర్లతో జోరు మీదున్న జైస్వాల్ (13), రాణా (9)లను బౌల్ట్ అవుట్ చేయగా.. ఆ తర్వాత బుమ్రా వరుస బంతుల్లో పరాగ్ (16), హెట్‌మయెర్ (0)ల పనిబట్టాడు. దీంతో ఐదు ఓవర్లు కూడా పూర్తి కాకుండానే రాజస్థాన్ 47/5 స్కోరుతో నిలిచింది. అయినా పవర్‌ప్లేలో జట్టు 62 పరుగులు సాధించడం గమనార్హం. మిగిలిన ఆటగాళ్లను కూడా ముంబై బౌలర్లు చకచకా అవుట్ చేయడంతో 12 ఓవర్లలోనే 91/9 స్కోరుతో నిలిచింది. చివర్లో ఆకాశ్ (4 నాటౌట్)ను అండగా చేసుకుని ఆర్చర్ చెలరేగడంతో కనీసం వంద పరుగులైనా దాటగలిగింది. 17వ ఓవర్ తొలి బంతికి ఆర్చర్‌ను బౌల్ట్ అవుట్ చేయడంతో 23 బాల్స్ ఉండగానే ఆర్ఆర్ ఆట ముగిసింది.

ఓపెనర్ల శతక భాగస్వామ్యం: ముంబై ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన నలుగురు బ్యాటర్లూ చెలరేగారు. రికెల్టన్-రోహిత్ జోడీ కచ్చితమైన షాట్లతో ఎదురుదాడికి దిగి తొలి వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేసింది. అలాగే చివరి ఐదు ఓవర్లలో సూర్య, హార్దిక్‌ల ప్రతాపంతో 71 పరుగులు రాబట్టింది. రెండో ఓవర్‌లోనే రోహిత్‌ను ఎల్బీగా ప్రకటించినా.. రివ్యూకు వెళ్లి బతికిపోయాడు. పవర్‌ప్లేలో జట్టు 58 పరుగులకు చేరింది. అయితే ప్రమాదకరంగా మారిన ఓపెనింగ్ జోడీని వరుస ఓవర్లలో రాజస్థాన్ బౌలర్లు పెవిలియన్‌కు చేర్చారు. 12వ ఓవర్‌లో రికెల్టన్‌ను తీక్షణ బౌల్డ్ చేయగా.. అర్ధసెంచరీ పూర్తి చేసిన రోహిత్‌ను పరాగ్ పెవిలియన్‌కు చేర్చాడు. ఆ తర్వాత బాధ్యతను సూర్యకుమార్, హార్దిక్ తీసుకోవడంతో ఆర్ఆర్ బౌలర్లకు ఫలితం దక్కలేదు. ఆర్చర్ కాస్త కట్టడి చేసినా ఆఖరి ఓవర్‌లో మరో 13 పరుగులతో స్కోరు 210ం దాటగలిగింది. ఈ జోడీ మధ్య మూడో వికెట్‌కు అజేయంగా 94 పరుగులు జత చేరాయి.

## బిసిసిఐకి భారీ ఎదురుదెబ్బ..

## ఢిల్లీ హైకోర్టు నోటీసులు






ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి(బిసిసిఐ)కి తాజాగా ఊహించని షాక్ తగిలింది. బోర్డు తీసుకున్న ఓ నిర్ణయం ఇప్పుడు సరికొత్త వివాదానికి తెరలేపింది. బిసిసిఐ ఐపిఎల్‌లో ఎప్పటికప్పుడు సరికొత్త ప్రమోగాలు చేస్తుటుంది. తొలుత అంపైర్ క్యామ్, ఆ తర్వాత స్పైడర్ క్యామ్.. ఈ ఏడాది రోబో కుక్కను ప్రవేశపెట్టింది. ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ రోబో కుక్కను ప్రవేశపెట్టారు. అయితే ఈ కుక్కకు నామకరణం చేసే పనిని ఓటింగ్ పద్ధతిలో చేయాలని ప్రేక్షకులను కోరారు.అయితే చాలా మంది ఆ కుక్కకు చంపక్ అనే పేరుకు ఓటు వేయగా%ొ% ఏప్రిల్ 20వ తేదీన ఆ పేరునే నామకరణం చేశారు. ఇప్పుడు ఇదే వ్యవహారంతో బిసిసిఐ చిక్కుల్లో పడింది. ఢిల్లీ ప్రెస్ పత్రా ప్రకాశన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. 1968 నుంచి తమ సంస్థ చంపక్ అనే పేరుతో పిల్లల కోసం మ్యాగజీన్ ప్రచురిస్తున్నామని తమ అనుమతి లేకుండా తమ ట్రేడ్ మార్క్ పేరును వాడుకున్నారని కోర్టుకు తెలిపింది.

దీంతో ఢిల్లీ హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణ జరిపి.. బిసిసిఐకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానంతో తమ ముందుకు రావాలని బోర్డును ఆదేశించింది. తదుపరి విచారణను జూలై 9కి వాయిదా వేసింది.

## భారత్‌కు ఓదార్పు విజయం

### ఇంగ్లండ్‌పై 3-2తో గెలుపు సుదీర్మన్ కప్



గ్జియామెన్ (చైనా): సుదీర్మన్ కప్ మిక్స్‌డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిపలో నాకౌట్‌కు చేరడంలో విఫలమైన భారత్‌కు ఓదార్పు విజయం లభించింది. గ్రూప్-డిలో భాగంగా గురువారం జరిగిన ఆఖరి పోరులో 3-2తో ఇంగ్లండ్‌పై గెలుపొందింది. సింగిల్స్‌లో అనుపమా ఉపా?ధ్యాయ, సతీష్ కరుణాకరన్, డబుల్స్‌లో తనీషా/శ్రుతి మిశ్రా తమ మ్యాచ్‌ల్లో నెగ్గారు. గ్రూప్ తొలి రెండు మ్యాచ్‌ల్లో డెన్మార్క్, ఇండోనేసియా చేతిలో ఓడడంతో భారత్ నాకౌట్ అవకాశాలు గల్లంతయ్యాయి.

## ముంబైను చూసి మిగతా జట్లు భయపడాల్సిందే!

### మాజీ భారత స్పిన్నర్ పియూష్ చావ్లా



ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తన శక్తిమంతమైన ఆటతీరుతో మళ్లీ సంచలనం సృష్టిస్తోంది. వాంఖడే స్టేడియంలో జరిగిన 45వ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 54 పరుగుల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ పై ఘన విజయం సాధించి, వరుసగా ఐదవ విజయం నమోదు చేసింది. ఈ విజయంతో వారు పాయింట్ల పట్టికలో మూడవ స్థానానికి దూసుకెళ్లారు. ఈ విజయాల పరంపర మిగతా జట్లపై ఒత్తిడిని పెంచుతుందని మాజీ భారత స్పిన్నర్ పియూష్ చావ్లా అభిప్రాయపడ్డాడు. ఆయన తన వ్యాఖ్యల్లో ముంబై జట్టును పొగడ్తలతో ముంచెత్తుతూ, "ప్రతి జట్టు ముంబై ఇండియన్స్‌ను చూసి భయపడాలి," అని తేల్చిచెప్పాడు.జియో హాట్‌స్టార్‌లో మాట్లాడుతూ చావ్లా, ముంబై ఇండియన్స్ జట్టులో మొదటి నుండి పదకొండవ నంబర్ వరకు మ్యాచ్ విన్నింగ్ సామర్థ్యం ఉన్న ఆటగాళ్లు ఉన్నారని అన్నారు. ముఖ్యంగా ర్యాన్ రికెల్టన్ హాఫ్ సెంచరీపై ప్రశంసలు కురిపిస్తూ, జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ 'ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్'గా ఎలా ప్రభావం చూపించాడో వివరించాడు. అలాగే విల్ జాక్స్ రెండు కీలక వికెట్లు తీసి మ్యాచ్‌పై నిర్ణయాత్మక మలుపు తిప్పిన విధానాన్ని కూడా ప్రస్తావించాడు. "బుమ్రా వంటి ఆటగాడు ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చి, ఆ తర్వాత జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తే, ఆ జట్టు మామూలు జట్టు కాదు," అంటూ చావ్లా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.హార్దిక్ పాండ్యా నాయకత్వంలోని ముంబై ఇండియన్స్ ఇప్పుడు సరైన సమయంలో టోర్నమెంట్‌లో తళుక్కుమంటోంది. చావ్లా ప్రకారం, ఈ జట్టు అన్నింటి కంటే ముందు గెలవడం ఎలా అనే విషయాన్ని తెలుసుకుంటోంది. అతని మాటల్లో, "హార్దిక్ చేస్తున్నది జట్టుకు కలిసొస్తోంది. ఆ ప్లేయింగ్ %శ×%లో చాలా మంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. ముంబై ఇండియన్స్ రోల్‌లో ఉన్నప్పుడు, మిగతా జట్లు వారిని చూసి భయపడాల్సిందే." ఇది మాత్రమే కాదు, గత రెండు మ్యాచ్‌లలో రోహిత్ శర్మ కూడా తన అనుభవంతో మంచి శురువు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం ముంబై ఇండియన్స్ ఆరు విజయాలు, నాలుగు ఓటములతో 10 జట్లలో మూడవ స్థానంలో ఉంది. ఇప్పుడు వారు మే 1న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌ను ఎదుర్కొననున్నారు. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుండగా, ముంబై ఇంకొక విజయంతో తమ గెలుపు పరంపర కొనసాగించాలనుకుంటోంది. వారి ప్రస్తుత ఫామ్, ఆటగాళ్ల సానుకూల స్థితిగతులు చూస్తే, మిగతా జట్లకు ఇది నిజమైన పరీక్షగా మారనుంది.

## లిఫ్టింగ్‌లో రెండు కాంస్యాలు

లిమా (పెరూ): యూత్, ప్రపంచ జూనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్సలో భారత వెయిట్‌లిఫ్టర్లు మరో రెండు కాంస్యాలు సాధించారు. గురువారం యూత్ బాలికల 40 కి. విభాగంలో జోష్నా సబర్ మొత్తం 129 కేజీలు (56కి.ం72కి.) ఎత్తి కాంస్య పతకం నెగ్గింది. బుధవారం..క్లీన్ అండ్ జెర్క్‌లో ఆమె రజత పతకం అందుకుంది. ఇక యూత్ బాలుర 49 కి. కేటగిరీలో హర్షవర్ధన్ సాహు మొత్తం 197 కి. (87కి.ం110కి.) ఎత్తి కాంస్యం దక్కించుకున్నాడు. క్లీన్ అండ్ జెర్క్‌లోనూ సాహు కాంస్యం గెలుపొందాడు.



## సాత్విక్ జంటకు 'ఖేల్‌రత్న' ప్రదానం

న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి జోడీ ఎట్టకేలకు మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును అందుకొంది. గురువారం కేంద్ర క్రీడామంత్రి మన్సుఖ్ మాండవీయ..ఈ అవార్డును ప్రదానం చేశారు. 2023లో ప్రదర్శనకు గాను గతేడాది సాత్విక్ జంటను ఖేల్‌రత్నకు ఎంపిక చేశారు. గత ఫిబ్రవరిలో అవార్డు ప్రదాన కార్యక్రమాన్ని షెడ్యూల్ చేయగా.. ఇందు కోసం వెళ్తున్న సమయంలో సాత్విక్ తండ్రి కాశీ విశ్వనాథం గుండెపోటుతో మరణించడంతో వాయిదా పడింది.





# ఇలాంటి వారిని సమాజంలోనికి అనుమతి ఇస్తారా? : జాన్వీ కపూర్

సమాజంలో జరుగుతున్న విషయాలపై అప్పటికప్పుడు నటి జాన్వీకపూర్ సామాజిక మాద్యమాల్లో స్పందిస్తారు. తాజాగా రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంపై తన ఇన్‌స్టాగ్రామ్ లో పోస్టు చేశారు. మద్యం మత్తులో ఓ మహిళ కారు నడిపి బాలిక ప్రాణాలు తీసిన ఘటనపై జాన్వీ ఘాటుగా స్పందించారు. చట్టాలను ఎందుకు గౌరవించడంలేదని, కనీసం అవగాహనం లేకుండా ఎందుకు ప్రవర్తిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో ఇతరుల ప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన వీడియో చూసిన వెంటనే ఆమె దిగ్భ్రాంతికి లోనయ్యారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమాజంలో ఎవరినైనా అనుమతి ఇస్తారా? అని మండిపడ్డారు. మద్యం కారణంగా ఎంతో మంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని, మరెంతో మంది గాయాల పాలవుతున్నారని తెలియజేశారు. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్‌లో జాన్వీ కపూర్ నటిస్తున్నారు. ఆమె నటించిన పరమ్ సుందరి విడుదలకు సిద్ధంగా ఉంది. పెద్ది సినిమాలో రామ్ చరణ్‌కు తోడుగా జాన్వీ కపూర్ నటిస్తున్నారు. సన్నీ సంస్కారి కీ తులసీ కుమారి అనే సినిమాలో కూడా నటిస్తున్నారు.

# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసింది బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.



# కన్నప్ప టీమ్‌కి సారీ చెప్పిన శ్రీవిష్ణు..



కన్నప్ప టీమ్‌కి టాలీవుడ్ యువ నటుడు శ్రీవిష్ణు క్షమాపణలు చెప్పారు. ఇటీవలే విడుదలైన తన కొత్త సినిమా సింగిల్ టీజర్ లో ప్రస్తుత ట్రెండ్ ని అనుసరిస్తూ శ్రీవిష్ణు చేసిన కొన్ని సంభాషణలు వివాదాస్పదం కావడంతో టీమ్ స్పందించింది. ముఖ్యంగా కన్నప్పలోని శివయ్యా డైలాగును వాడటం, వీడియో చివర్లో మంచు కురిసిపోయిందంటూ పలికిన పదాలు విష్ణుని హర్ట్ చేసినట్టుగా ఉన్నాయని వార్తలు వచ్చాయి. దానికి శ్రీవిష్ణు వీడియో రూపంలో క్షమాపణ చెప్పారు. తమకు ఎలాంటి దురుద్దేశాలు లేవని, కానీ కన్నప్ప టీమ్ హర్ట్ అయిందని తెలిసి మీ ముందుకు వచ్చామన్నారు. ఏవైతే ఇబ్బంది కలిగించాయో ఆ సీన్లను తొలగించినట్లు చెప్పారు. అలాగే సినిమాలో కూడా వాటిని తీసేయడం జరుగుతుందని చెప్పి, ఈ వివాదానికి శ్రీవిష్ణు శుభం పలికారు. ప్రధానంగా ఈ చిత్రంలో సోషల్ మీడియా ట్రెండింగ్ టాపిక్స్, వేరే హీరోల చిత్రాల్లోని పలు సీన్స్‌ను రిఫరెన్స్‌గా తీసుకున్నట్లు ఈ సందర్భంగా హీరో వెల్లడించారు. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే తమను క్షమించాలని కోరారు. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటామన్నారు.

# ఒకే ఫ్రేమ్‌లో దిగ్గజ లెజెండ్స్

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం %-%వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను ముంబయిలో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం మే 1 నుంచి 4 వరకు ముంబయి అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ సినిమాల గురించి మాత్రమే కాదు. ఓటీటీలు, కామిక్స్, డిజిటల్ మీడియా, యానిమేషన్, వీఎఫ్ ఎక్స్ ఇలా సినీ పరిశ్రమకు సంబంధించిన ఎన్నో విషయాలపై చర్చించనున్నారు.



కేంద్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భారతీయ చలన చిత్ర దిగ్గజాలు పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రధాని నరేంద్ర మోదీప్రారంభించారు. మారుతున్న సాంకేతికత నుంచి యంగ్ జనరేషన్‌ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉందన్నారు. ఇదిలా ఉంటే ఈ కార్యక్రమంలో ఓ అరుదైనసన్నివేశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రజనీకాంత్, చిరంజీవి, మోహన్‌లాల్ ముంబయికి వెళ్లిన విషయం తెలిసిందే. ఉత్తరాదికి చెందిన నటీనటులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకనాటి డ్రీమ్ గర్ల్, రాజకీయ నేత హేమామాలిని, మిథున్ చక్రవర్తి, అక్షయ్ కుమార్ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గురువారం వేవ్స్ వేడుక జరుగుతున్న సమయంలో మోహనల్ లాల్, రజనీకాంత్, హేమామాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి ఒకే దగ్గర కలిసి ఫొటోలకు పోజులిచ్చారు. ఈ లెజెండ్స్ అరుదైన కలయికకు సంబంధించిన ఫొటోలని మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది.

# హిట్ యూనివర్స్‌లోకి కార్తీ..?



శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన 'హిట్' సినిమాల యూనివర్స్‌కి తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ ఉంది. ఈ యూనివర్స్‌లో గతంలో వచ్చిన రెండు భాగాలు సూపర్ హిట్ కాగా.. గురువారం విడుదలైన హిట్-3 కూడా మంచి సక్సెస్ టాక్‌ని సంపాదించుకుంది. తొలి భాగంలో విశ్వక్‌సేన్, రెండో భాగంలో అడవి శేష్, మూడో భాగంలో నాని హీరోలుగా నటించారు. వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పై నాని ఈ సినిమాలను నిర్మిస్తున్నారు.అయితే ఇప్పుడు 'హిట్-4' గురించి ఓ ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. ఎప్పటి నుంచో హిట్ ఫ్రాంచైజీలో కార్తీ హీరోగా నటిస్తారని టాక్ వస్తోంది. ఇప్పుడు ఈ వార్తలకు ఓ విషయం మరింత బలాన్ని అందించింది. హిట్-3 సినిమా క్లైమాక్స్‌లో కార్తీ రత్నవేల్ పాండియన్ అనే పోలీస్ అధికారి పాత్రలో కనిపించారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అని గురజాడ చెప్పిన కవిత్వాన్ని చెబుతూ.. తనదైన స్టైల్‌లో ఎంట్రీ ఇచ్చారు. దీంతో హిట్-4లో కార్తీనే హీరోగా రాబోతున్నారని అభిమానులు బలంగా ఫిక్స్ అయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నితిన్ ఎల్లమ్మలో ప్రియదర్శి?

లవర్ బోయ్ నితిన్ చేసిన రాబిన్ హుడ్ సినిమా ఎన్నో అంచనాలతో వచ్చింది. వెంకీ కుడుముల మీద ఉన్న నమ్మకంతో నితిన్ ఈ మూవీ చేశాడు. ఆల్రెడీ ఈ ఇద్దరు కలిసి ఇదివరకు భీష్మ సినిమా చేసి హిట్ కొట్టారు. మరోసారి ఆ హిట్ సెంటిమెంట్ రిపీట్ అవుతుందని అనుకోగా అది కాస్త నిరాశ మిగిల్చింది. నితిన్ రాబిన్ హుడ్ రిజల్ట్ తో చాలా డిజప్పాయింట్ అయ్యాడు. ఇక నెక్స్ట్ చేయబోతున్న సినిమాల మీద పూర్తి ఫోకస్ చేస్తున్నాడు. నితిన్ నెక్స్ట్ సినిమా తమ్ముడు. వేణు శ్రీరామ్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. దిల్ రాజు కాంపౌండ్ అది కూడా వేణు శ్రీరామ్ డైరెక్షన్ అంటే మినిమం గ్యారెంటీ అన్నట్టే లెక్క. అదీగాక ఈ సినిమా సిస్టర్ సెంటిమెంట్ తో వస్తుంది. ఒకప్పటి హీరోయిన్ లయ ఆఫ్టర్ లాంగ్ టైం మళ్లీ రీ ఎంట్రీ ఇస్తుంది. సో లయ ఫ్యాన్స్ కూడా ఈ సినిమా చూసే ఛాన్స్ ఉంటుంది. తమ్ముడు సినిమాలో సెంటిమెంట్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని తెలుస్తుంది. ముఖ్యంగా పతాక సన్నివేశాలు సూపర్ అనిపించేస్తాయని అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత నితిన్ ఎల్లమ్మ సినిమా చేస్తున్నాడు. ఎల్లమ్మ సినిమాను బలగం ఫేమ్ వేణు యెల్దండి డైరెక్ట్ చేస్తున్నాడు. బలగం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న వేణు యెల్దండి ఎల్లమ్మ అంటూ మరో అద్భుతమైన కథతో వస్తున్నాడు. ఈ సినిమా కూడా సంథింగ్ స్పెషల్ గా ఉండేలా ఉందని టాక్. ఐతే ఈ సినిమాలో బలగం సెంటిమెంట్ ని కొనసాగించేలా అందులో లీడ్ రోల్ చేసిన ప్రియదర్శిని కూడా ఎల్లమ్మలో పెడుతున్నాడని టాక్. నితిన్ ఎల్లమ్మలో ప్రియదర్శి ఒక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాడని తెలుస్తుంది. అది సినిమాను టర్న్ చేసే పాత్ర అని టాక్. ఆల్రెడీ నితిన్ కూడా ఎల్లమ్మ కథ అద్భుతంగా వచ్చిందని. అందులో తాను ఎంత గొప్పగా నటిస్తే అంత పేరు వస్తుందని చెప్పుకొచ్చాడు. వేణు కూడా ఎల్లమ్మ సినిమాను అంచనాలను మించి తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు. ఎల్లమ్మ టైటిల్ రోల్ లో మహానటి కీర్తి సురేష్ ని సెలెక్ట్ చేసినట్టు తెలుస్తుంది. ఎల్లమ్మ సినిమాతో మరోసారి వేణు తన డైరెక్షన్ మ్యాజిక్ చేయాలని చూస్తున్నాడు. మే చివర్లో సెట్స్ మీదకు వెళ్తున్న ఈ సినిమా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది.

